క్లుప్తంగా

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



నారాయణపేట రూరల్ : పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం భోజనం అందించడంలో నిబద్ధతతో పనిచేయాలన్నారు. పది పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులను సన్నద్ధం చేసి 10 జీపీఏతో పాటు వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. విద్యాశాఖ రూపొందించిన రివిజన్ టెస్ట్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రత్యేక తరగతుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి బాలాజీ, కృష్ణారెడ్డి, శేఖరయ్యా, సత్యనారాయణ సింగ్, మనోరంజని, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సంఘంలో యూరియా

మద్దూరు : ప్రాథమిక సహకార సంఘంలో యాసంగి సీజన్‌లో రైతులకు అందుబాటులో యూరియా ఉన్నట్లు పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 20.250 మెట్రిక్ టన్నుల సన్నరకం యూరియా అందుబాటులో ఉందని, బస్తా ఒక్కటి రూ. 266.50 ధర ఉందన్నారు. యూరియా కావాల్సిన రైతులు పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కొత్తపల్లి: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రైతుల పక్షాన పోరాడిన ప్రజా నాయకుడు నరేందర్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు నడ్డి రాజు, కావలి సాయిలు, చిలుక రవి, ముకుందరెడ్డి ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

నారాయణపేట : ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బిజ్వార్ నగేష్ గౌడ్, నాయకులు అబ్దుల్ అజీజ్ ఖాన్ ఆంజనేయులు రాఘవేందర్ గోపాల్ పాల్గొన్నారు.

తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

మరికల్ : రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కొత్త రేషన్ కార్డులో కొత్త పేర్లు నమోదు చేయడం కోసం డీలర్లు తీసుకోవాల్సిన అంశాలపై తహసీల్దార్ అనిల్‌కుమార్ సలహాలు ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా విడుదల చేసే రేషన్ కార్డులో కొత్త వారి పేర్లను చేరుస్తూ గతంలో కుటుంబంలో ఎవరైన మృతి చెంది ఉంటే వారి పేర్లను తొలగింపు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

నారాయణపేట : సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు అడిగి 2 నెలలు గడుస్తున్న ఇంత వరకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఇన్‌చార్జి ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ ఏవో జామిల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెక్షన్ 6(1)ప్రకారం 19-11-2024న నారాయణపేట మండలం తహసీల్దార్ కార్యాలయ పౌర సమాచార అధికారికి గ్రామాల వారిగా ఉన్న ప్రభుత్వ భూములు, ఎండోమెంట్ భూములు, చెరువులు, కుంటలు ,శిఖం భూములపై సమాచారం అడిగినట్లు తెలిపారు. రెండు నెలలు అవుతున్నా పూర్తి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో విధిగా పాల్గొనాలి

కృష్ణా: లబ్ధిదారుల గుర్తింపునకు నిర్వహించనున్న గ్రామసభల్లో ప్రజలు విధిగా పాల్గొనాలని ఎంపీడీఓ జానయ్య, తహసీల్దార్ వెంకటేష్ తెలిపారు. సోమవారం రైతు వేదికలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మండలంలో నాలుగు టీంలు ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రకటించిన తేదీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరు విషయంపై చర్చించనున్నట్లు తెలిపారు. మంగళవారం గురుజాల, గుడెబల్లూర్, ఖాన్‌దొడ్డి, చేగుంట, 22న ముడుమాల్, కుస్సీ, ఐనాపూర్, తంగిడి, 23న హిందుపూర్, మురహర్‌దొడ్డి, ఆలంపల్లి, కుసుమర్తి, 24 కృష్ణాలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్, ఎంపీఓ విజయలక్ష్మీ, ఏఈ మారుతీ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు గుర్తింపునకు గ్రామ సభ..

దామరగిద్ద : ప్రభుత్వం అందజేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాయిలక్ష్మి తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేటి నుంచి ఉమ్మడి మండలంలో..

మద్దూరు: మండలంలోని 49 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు 21 నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నర్సింహారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మద్దూరు, కొత్తపల్లి, గుండుమాల్ మండలలలోని 49 గ్రామ పంచాయతీల్లో ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లిన



కృష్ణాలో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జానయ్య

8 టీంల అధికారులచే గ్రామ సభలు ఉంటాయని అయన పేర్కొన్నారు.

నర్వలో..

నర్వ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నేటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనువాసులు తెలిపారు. 21న, ఉందేకోడ్, నర్వ, పెద్దకడ్మూర్, లంకాల్, 22న, రాయికోడ్, యాంకి, కొత్తపల్లి, కల్వాల్, 23న, పాథర్చేడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కర్‌పల్లి, సీపూర్, 24న, జక్కన్నపల్లి, రాజుపల్లి, జంగంరెడ్డిపల్లి, లక్కర్‌దొడ్డి, ఎల్లంపల్లి, కుమార్‌లింగంపల్లి, రాంపూర్ గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయన్నారు. గ్రామసభలకు టీం లీడర్‌లుగా ఎంపీడీఓ శ్రీనువాసులు, తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీఓ రాఘువేందర్, ఏఓ అఖిలారెడ్డిలు వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

కోస్గి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు నేటి నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయిలో చేపట్టిన సర్వే వివరాల జాబితాను 21 నుంచి 24 తేదీ వరకు గ్రామ సభల ద్వారా అమోదింపజేసి తుది జాబితాను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనాలని తెలిపారు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మరికల్ : ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మరికల్‌లో సోమవారం ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 21 నుంచి 24 వరకు జరిగే గ్రామసభల్లో అర్హులను గుర్తించిన వారికే ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఖాళీ స్థలం, గుడిసెలు ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 75 గజాల స్థలం ఉంటే సరిపోతుందన్నారు. ఇళ్లకు ప్రజాపాలనతో దరఖాస్తు చేసుకొని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం మాణికేశ్వరీ ఆలయంలో ప్రతిష్ఠ చేయనున్న నంది విగ్రహాలకు రూ.లక్ష పదివేలు ఆర్థిక సహాయం చేశారు. అలగే పార్టీ కార్యకర్త గుండె రఘు అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్, సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, కృష్ణయ్య, హరీష్, రామకృష్ణ, రామన్‌గౌడ్, రఘు, రాములు తధితరులు పాల్గొన్నారు.



మోడల్ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడలో..

ధన్వాడ : మండల కేంద్రంలోని సింపునోని కాలువ వద్ద ఇందిరమ్మ ఇళ్ల మోడల్ నిర్మాణానికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని త్వరలో ఇల్లులేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై జిజ్ఞాసను పెంచాలి

నారాయణపేట రూరల్ : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సైన్స్‌పై జిజ్ఞాస పెంచాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. జిల్లా సాధన సమితి అధ్యక్షుడు, ట్రస్మా జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ మనోహర్ గౌడ్ ప్రారంభించిన పాఠశాల లిటిల్ స్టార్ పాఠశాలలో ఆయన 67వ జయంతిని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఎంఈఓ బాలాజీ, వకిల్ సంతోష్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు తొలగించాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ధన్వాడ : పాఠశాల ముందు ఏర్పాటు చేసిన బెల్టు షాపులను తొలగించాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారిని గాయత్రికి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాల ముందు ఉన్నత పాఠశాల ముందే మద్యం బెల్టు షాపులను ఏర్పాటు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం తాగిన వారితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంగా ప్రకటించాలి



మక్తల్ : మండలంలోని జక్లేర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జక్లేర్ మండల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం మక్తల్ తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జక్లేర్ గ్రామంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. గతంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, మాధవరావు, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డికి ఘన నివాళి



ఊట్కూరు: మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఎల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కొల్లూరు శంకర్‌రెడ్డి, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, జమర్‌అలీ, జనార్ధన్‌రెడ్డి, దత్తు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు

నారాయణపేట రూరల్ : సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని ఎస్పీ బాలు అభిమాన సంఘ రాష్ట్ర కన్వీనర్ సంగ నర్సింహులు అన్నారు. మండలంలోని కోటకొండ ప్రభుత్వ పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న రమణ, జిల్లా కోర్టు డిఫెన్స్ కౌన్సిల్ సభ్యురాలు నాగేశ్వరి దంపతుల కూతురు లహరి జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం జిల్లా మినీ క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ స్టేడియం కోచ్ అజయ్, ఆంజనేయులు, కోచ్ హారిక దేవి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎఫ్ఎంజీఈలో జిల్లా వాసి ప్రతిభ

నారాయణపేట రూరల్ : దేశ వ్యాప్తంగా జరిగిన ఎఫ్ఎంజీఈ పరీక్షల్లో మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన పగుడాకుల విశాల్ ఉత్తీర్ణత సాధించాడు. దేశ వ్యాప్తంగా 45 వేల మంది డాక్టర్లు పరీక్షకు హాజరవగా కేవలం 13 వందల మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా విశాల్‌ను గ్రామస్తులు, పెద్దలు అభినందించారు.

మహాసభలను విజయవంతం చేయండి

మాగనూర్: ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతం పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు భరత్‌కూమార్, గోవింద్‌రాజ్, నర్సింహ, నయ్యుం, గోవింద్, ఖాసిం, శివరాజ్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

మక్తల్ : సీపీఎం రాష్ట్ర 4వ బహిరంగ సభ విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గోవిందు రాజు అన్నారు. మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామంలో సభ వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఆశోక్, శివప్ప, ఎల్లప్ప, అంజప్ప, శంకరప్ప, అబ్దుల్ పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద : సీపీఎం పార్టీ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహా సభల వాల్‌పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. జోషి, నర్సిములు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి

నర్వ: ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెంట్ ధరించి ఎస్ఐ కురుమయ్య అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం రాంపూర్ గేట్ వద్ద ప్రయాణికులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



నర్వలో రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్వ : మండల రజక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రజక సంఘం నాయకులు రిటైర్డ్ హెచ్ఎం సంజన్న, జగన్నాథం, బాబులతో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో రజకులు సంఘంటితంగా ఉండి సమస్యల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు డ్రైవర్ బుచ్చన్న, బొజ్జన్న, రవి, యాదేష్, రమేష్, లంకాల అంజి, శివకుమార్, విజయ్‌కుమార్, వెంకటేష్, నరేష్ పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

కృష్ణా : బడి బయట పిల్లలు బడిలో ఉండాలనే ఉద్దేశంతో గ్రామాల్లో సర్వే చేస్తున్నట్లు సీఆర్‌పీ అమీన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తంగిడి, కుసుమర్తి, ఐనాపూర్ గ్రామాల్లో పర్యటించి బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించినట్ల తెలిపారు.

బడి బయటి పిల్లల సర్వే..

నర్వ: మండలంలో బడి బయటి పిల్లల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. జక్కన్నపల్లి గ్రామంలో ఇంటింటి సర్వేను సీఆర్పీ నర్సింములు చేపట్టారు. గ్రామంలో ఇద్దరు బడి బయటి పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలను ఎంఈఓ రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఆన్‌లైన్ నమోదు, అపార్ ఐడీ, వివరాల నమోదును ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీజేష్, సత్యనారాయణ, నరేష్, సీఆర్పీ నర్సింములు పాల్గొన్నారు.



జక్కన్నపల్లిలో సర్వేలో పాల్గొన్న అధికారులు

దామరగిద్ద : బడి ఈడు కల్గిన బయటి చిన్నారులను గుర్తించేందుకు మండలంలోని మల్‌రెడ్డిపల్లి ప్రాథమిక ఉన్నత హెచ్ఎం లక్ష్మి సమక్షంలో సోమవారం సీఆర్‌పీ మహిపాల్ సర్వే చేపట్టారు.సీఆర్‌పీ మహిపాల్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

నారాయణపేట రూరల్: మండలంలో బీజేపీ పటిష్టతకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. ఇటీవల మండల నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన భైరంకొండ జ్యోతి సాయిబన్న సోమవారం నాగురావు నామాజీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నామాజీ జ్యోతి సాయిబన్న దంపతులను శాలువాతో సన్మానించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలు సాధించి బీజేపీ సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. సోమవారం అనారోగ్యంతో చికిత్స పొందిన పట్టణంలోని బురుడివాడికి చెందిన ఎస్.శంకర్‌కు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 21,500 చెక్కును, ధన్వాడ మండలం కంసాన్ పల్లికి చెందిన శంక్రమ్మకు రూ.22, 500 చెక్కును ఆయన తన స్వగృహంలో అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ ,పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కోస్గిరూరల్: రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సీఐ దస్రు నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీటీం, సెల్‌ఫోన్ వాడటం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్, పోలీసు సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నియమాలపై విద్యార్థులకు అవగాహన

మద్దూరు: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పోలీసుల, ఆర్‌టీఓ కార్యాలయం ఆధ్వర్యంలో మద్దూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దీప్తీ, మద్దూరు ఎస్ఐ రాంలాల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎం సవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ధన్వాడ : విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని అది భవిష్యత్తులో మన వ్యక్తిత్వం తెలియజేస్తుందని ఎస్ఐ రమేష్ అన్నారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, మహిళ చట్టాలు, షీటీంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహాచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహా పాదయాత్ర జయప్రదం చేయండి

నారాయణపేట : ఆశాలకు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ మండల పరిధిలోని అప్పక్‌పల్లి నుంచి కలెక్టరేట్ వరకు మంగళవారం చేపట్టే ఆశాల మహా పాదయాత్ర విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, బలరామ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణిలు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఆస్పత్రిలోని పీపీ యూనిట్ సూపర్వైజర్ తబితరాణికి డీఎంహెచ్ఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీదేవి, రేణుక, విజయలక్ష్మీ, మమత, నర్సమ్మతదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్య తీసుకోవాలి

మాగనూర్: తక్కుగూడ జీహెచ్ఎం కంబాలపల్లి రాములుపై దాడి చేసి నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై దాడి హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, రాఘవేంద్రచారి, స్పందన, రామకృష్ణ, ప్రాణేశాచారి, కళావతి, విజయలక్ష్మి, రామామహేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

క్యాతన్‌పల్లిలో...

దామరగిద్ద : తక్కుగూడ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం రాములుపై దాడి చేసిన నిందితులను చట్టపరంగా శిక్షించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప డిమాండ్ చేశాడు. సోమవారం మండలంలోని క్యాతన్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వెంకటప్ప, దశరధ్, దత్తాత్రి, కృష్ణయ్య, కవిత, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



మాగనూర్‌లో నిరసన తెలపుతున్న యూటీఎఫ్ నాయకులు

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

మద్దూరు: మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు కల్యాణ్, నాయకులు ప్రభుదాస్, ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొరేమోని నరేష్, ఉపాధ్యక్షులుగా పోన్నయ్య, రాజు, భీమారాజ్, కోశాధికారిగా కేశవులు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా కృష్ణ, విజయ్, కార్యవర్గ సభ్యులు రవి కుమార్, హన్మప్ప, మేనేష్, బాలప్ప, వెంకటప్ప, సామెల్, రాములు, చంద్రప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కల్యాణ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

ఊట్కూరు : మండల కేంద్రంలో వెలసిన బీరప్ప స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దామని మాజీ ఎమ్మెల్యే చిట్యెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం బీరప్ప ఉత్సవాల నిర్వాహకులు రామ్మోహన్‌రెడ్డికి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కొకమారు జరిగే బీరప్ప ఉత్సవాలను సంతోషంగా, ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి 5 రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని ఉత్సవాలు వైభవంగా జరిగేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కుర్వ ఆశప్ప, కుర్వ గోవిందప్ప, కుర్వ రామప్ప, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, శివారెడ్డి, తరున్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం పత్రం అందజేస్తున్న నిర్వాహకులు